16-09-2020 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ - అందరి దుఃఖాలను హరించి సుఖమునిచ్చేందుకు తండ్రి వచ్చారు. కనుక దుఃఖహర్త పిల్లలైన మీరు ఎవ్వరికీ దుఃఖమును ఇవ్వకండి "

ప్రశ్న :- శ్రేష్ఠ పదవిని పొందుకునే పిల్లల ముఖ్య గుర్తులు ఏవి?

జవాబు :- 1. వారు సదా శ్రీమతమును అనుసరిస్తూ ఉంటారు. 2. ఎప్పుడూ హఠము (మారాము, జిద్దు) చేయరు. 3. తమకు తామే ' రాజ్య తిలకము ' దిద్దుకునేందుకు చదువుకొనిగ్యాలప్(దౌడు తీస్తుంటారు) చేస్తారు. 4. స్వయాన్ని ఎప్పుడూనష్టపరుచుకోరు. 5. సర్వుల పట్ల దయా హృదయులు, కళ్యాణకారులుగా అవుతారు. వారికి సర్వీసు చేసే అభిరుచి చాలా ఉంటుంది. 6. ఎటువంటి తుచ్ఛమైన పనులు చేయరు, జగడాలాడరు, పోట్లాడుకోరు.

పాట :- నీవు నిదురించి రాత్రిని కోల్పోయావు... (తూనే రాత్ గవాయీ సోకే....)

ఓంశాంతి. ఆత్మిక పిల్లలు ఆత్మిక తండ్రి సన్ముఖంలో కూర్చుని ఉన్నారు. ఇప్పుడు ఈ భాష పిల్లలైన మీరు మాత్రమే అర్థము చేసుకుంటారు. కొత్తవారు అర్థము చేసుకోలేరు. 'ఓ ఆత్మిక పిల్లలారా!' అని ఎప్పుడూ, ఎవరూ సంబోధించలేరు. ఇలా పిలవడం ఎవ్వరికీ రాదు. మనము ఆత్మిక తండ్రి ఎదుట కూర్చుని ఉన్నామని మీకు తెలుసు. ఈ విషయము ఇతరులెవ్వరికీ తెలియదు. భాయి-భాయి అని కూడా భావిస్తారు. మనమంతా ఆత్మలమని కూడా తెలుసు. మనందరికీ తండ్రి ఒక్కరే అని కూడా భావిస్తారు కాని వారి గురించి యదార్థ రీతిగా ఎవ్వరికీ తెలియదు. వారు సన్ముఖంలో వచ్చి తెలియజేసినంత వరకు ఎలా తెలుసుకోగలరు? మీరు కూడా సన్ముఖంలోకి వచ్చినప్పుడే తెలుసుకుంటారు. మీరు 'బ్రాహ్మణులు, బ్రాహ్మణీలు'. మీ ఇంటి పేరే ' బ్రహ్మవంశీ, బ్రహ్మాకుమార - కుమారీలు'. అందరూ శివుని పిల్లలైన ఆత్మలే. మిమ్ములను ' శివకుమార, శివకుమారీలు ' అని అనరు. అలా అంటే అది తప్పు అవుతుంది. కుమారులూ ఉన్నారు, కుమారీలు కూడా ఉన్నారు. అందరూ శివుని ఆత్మలు(పిల్లలు). మనుష్యుల పిల్లలైనప్పుడు కుమార-కుమారీలని అంటారు. శివుని పిల్లలందరూ నిరాకార ఆత్మలే. ఆత్మలన్నీ మూలవతనంలో నివసిస్తాయి, వాటిని సాలిగ్రామాలని అంటారు. ఇక్కడకు వచ్చిన తర్వాత శారీరిక కుమార - కుమారులుగా అవుతారు. వాస్తవానికి మీరు శివబాబా పిల్లలైన కుమారులు. శరీరములో కి వచ్చినప్పుడు కుమార-కుమారీలుగా అవుతారు. మీరు'బి.కెలు'.కావున సోదర-సోదరీలని పిలువబడ్తారు. ఇక్కడ ఈ సమయంలో మీకు జ్ఞానము లభించింది. బాబా మనలను పావనంగా చేసి తీసుకెళ్తారని మీకు తెలుసు. ఆత్మ తండ్రిని ఎంతగా స్మృతి చేస్తుందో

అంత పవిత్రంగా అవుతుంది. ఆత్మలు బ్రహ్మ నోటి ద్వారా ఈ జ్ఞానాన్ని చదువుతాయి. చిత్రాలలో కూడా తండ్రి చెప్పిన జ్ఞానము స్పష్టంగా ఉంది. శివబాబాయే మనలను చదివిస్తారు. కృష్ణుడు చదివించలేడు. తండ్రి కూడా కృష్ణుని ద్వారా చదివించరు. కృష్ణుడేమో వైకుంఠ రాకుమారుడు. ఇది కూడా పిల్లలైన మీరు అర్థము చేయించాలి. కృష్ణుడు స్వర్గములో తమ తల్లిదండ్రులకు కుమారునిగా ఉంటాడు. స్వర్గవాసి తండ్రికి కుమారుడు. అతను వైకుంఠ రాజకుమారుడు. అతని గురించి కూడాఎవ్వరికీ తెలియదు. కృష్ణ జయంతి పర్వదినాన తమ తమ ఇళ్లలో లేక మందిరాలలో కృష్ణుని కొరకు ఊయలలు తయారు చేస్తారు. మాతలు వెళ్లి హుండీలో డబ్బులు వేస్తారు, పూజిస్తారు. ఈ రోజులలో ఏసుక్రీస్తును కూడా కృష్ణుని వలె కిరీటము మొదలైనవి ధరింప చేసి..... తల్లి ఒడిలో కూర్చోబెడ్తారు. కృష్ణుని చూపించినట్లు చూపిస్తారు. కృష్ణుడు, క్రీస్తుల రాశి ఒక్కటే. వారు అనుకరిస్తారు(ఎశీజాఎ). కృష్ణుని జన్మకు, క్రీస్తు జన్మకు చాలా వ్యత్యాసముంది. క్రీస్తు చిన్నబిడ్డగా జన్మించడు. క్రీస్తు ఆత్మ ఎవరిలోనో వెళ్లి ప్రవేశించింది. విషము ద్వారా పుట్టడు. ఇంతకు ముందు క్రీస్తును చిన్న బిడ్డగా చూపేవారు కాదు. క్రాస్ పైన చూపించేవారు. ఇలా ఇప్పుడే చూపిస్తున్నారు. ధర్మస్థాపకులను ఎవరూ ఆ విధంగా




(శిలువ వేసి) చంపలేరని పిల్లలకు తెలుసు. మరి ఎవరిని చంపినట్లు? ఎవరిలో ప్రవేశించారో అతనికి దుఃఖము కలిగింది. సతోప్రధాన ఆత్మకు దుఃఖముఎలాలభిస్తుంది? (అవకాశమే లేదు). అంత దుఃఖాన్ని అనుభవించేందుకు వారు ఏ పాప కర్మ చేశారు? ఆత్మనే సతోప్రధాన స్థితిలో వస్తుంది. అందరి లెక్కాచారాలు సమాప్తమవుతాయి. ఈ సమయంలో తండ్రి అందరిని పావనంగా చేస్తారు. అక్కడ(మూలవతనము) నుండి

వచ్చిన సతోప్రధాన ఆత్మ దుఃఖమును అనుభవించదు. భోగించేది ఆత్మనే కదా! ఆత్మ శరీరములో ఉన్నప్పుడు దుఃఖము కలుగుతుంది. 'నాకు నొప్పిగా ఉంది' అనిఎవరంటారు? ఈ శరీరములో ఎవరో నివసిస్తున్నారు(ఆత్మ). "పరమాత్మ శరీరములో విరాజమానమై ఉంటే - పరమాత్ముడు దుఃఖాన్ని ఎలా(ఎందుకు) అనుభవిస్తారు?" అందరిలో పరమాత్మ ఉంటే పరమాత్మ దుఃఖమును ఎలా అనుభవిస్తారు? *'ఓ పరమపిత పరమాత్మా! మా దుఃఖాలను తొలగించు'* అని పిలిచేది ఆత్మనే(పరమాత్మ కాదు). ఆత్మ పారలౌకిక తండ్రిని పిలుస్తుంది.

తండ్రి వచ్చారని దుఃఖాన్ని హరించే(నాశనము చేసే) యుక్తి తెలియజేస్తున్నారని పిల్లలకు తెలుసు. ఆత్మ శరీరముతో సదా ఆరోగ్యవంతంగా, ఐశ్వర్యవంతంగా అవుతుంది. మూలవతనంలో ఆరోగ్యం, ఐశ్వర్యం అన్న మాటలే లేవు. అక్కడ సృష్టి ఏదీ లేదు. అక్కడ ఉండేదే శాంతి. స్వధర్మమైన శాంతిలో ఆత్మలు స్థితమై ఉంటాయి. ఇప్పుడు తండ్రి అందరి దుఃఖాన్ని హరించి సుఖాన్ని ఇచ్చేందుకు వచ్చారు. కావున పిల్లలకు కూడా చెప్తున్నారు - 'మీరు నాకు చెందినవారిగా అయ్యారు కనుక మీరు ఎవ్వరికీ దుఃఖాన్ని ఇవ్వరాదు.' ఇది యుద్ధ మైదానము, కాని గుప్తము. అది ప్రత్యక్షము. యుద్ధ మైదానంలోమరణించినవారు స్వర్గానికి వెళ్తారని మహిమ ఉంది. మహిమకు అర్థము కూడా తెలిపించవలసి వస్తుంది. ఈ 'యుద్ధము' నకు ఎంత మహత్వముందో చూడండి. ఆ యుద్ధములో మరణిస్తే ఎవ్వరూ స్వర్గములోకి వెళ్ళలేరని పిల్లలైన మీకు తెలుసు. కాని గీతలో 'భగవానువాచ' (భగవంతుడు చెప్పారు) అని ఉన్నందున, దానిని సత్యమని అంగీకరిస్తారు. భగవంతుడని ఎవరికి చెప్పారు? ఆ యుద్ధము చేసేవారికా లేక మీకా? ఇద్దరికీ చెప్పారు. 'స్వయాన్ని ఆత్మగా భావించి తండ్రిని స్మృతి చేయండి' అని వారికి కూడా తెలపండి. ఈ సర్వీసు కూడా చెయ్యాలి - 'ఇప్పుడు మీరు స్వర్గములోకి వెళ్లాలనుకుంటే పురుషార్థము చేయండి'. యుద్ధములో అన్ని ధర్మాల వారున్నారు. సిక్కులు కూడా ఉన్నారు, వారు సిక్కు ధర్మములోకే వెళ్తారు. 'మీరు బ్రాహ్మణుల వద్దకు వచ్చి జ్ఞానమును తీసుకుంటేనే స్వర్గములోకి రాగలరు' అని సిక్కులకు తెలిపారు. సిక్కులు(బ్రహ్మ) బాబా వద్దకు వచ్చి నప్పుడు బాబా - 'మీరు యుద్ధము చేస్తూ శివబాబా స్మృతిలో ఉంటే స్వర్గములోకి రాగలరు'. అలాగని స్వర్గములో రాజులుగా అవుతారని కాదు. అలా అవ్వలేరు. వారికి ఎక్కువగా జ్ఞానాన్నిఅర్థము చేయించలేదు. వారికి కొద్దిగానే జ్ఞానము తెలిపించబడ్తుంది. యుద్ధ మైదానములో తమ ఇష్ట దేవతలను తప్పకుండా మదిలో నిలుపుకుంటారు. సిక్కులైతే 'గురుగోవిందునికి జై' అని అంటారు. స్వయాన్ని ఆత్మగా భావించి పరమాత్ముని స్మృతి చేసేవారు ఎవ్వరూ లేరు. కాని ఎవరైతే తండ్రి పరిచయము తీసుకుంటారో వారు స్వర్గములోకి వచ్చేస్తారు. అందరి తండ్రేమో ఒక్కరే... వారే 'పతితపావనుడు'. వారు పతితు

లకు చెప్తున్నారు - 'నన్ను స్మృతి చేస్తే మీ పాపాలు తొలగిపోతాయి. అంతేకాక నేను స్థాపించే సుఖధామములోకి వచ్చేస్తారు. యుద్ధములో కూడా శివబాబాను స్మృతి చేస్తే స్వర్గములో వచ్చేస్తారు'. ఆ యుద్ధ మైదానం మాట వేరు, ఇక్కడి విషయం వేరు. ఎప్పుడూ జ్ఞానము నశించదని తండ్రి చెప్తున్నారు. అందరూ శివబాబా పిల్లలే. నన్ను మాత్రమే స్మృతి చేస్తే మీరు నా వద్దకు అనగా ముక్తిధామానికి వచ్చేస్తారని శివబాబా చెప్తున్నారు. తర్వాత నేర్పించబడిన జ్ఞానము చదివితే స్వర్గ రాజ్యభాగ్యము లభిస్తుంది. ఎంత సహజం. స్వర్గము లోకి వెళ్ళే మార్గము ఒక్క క్షణములో లభిస్తుంది. మనము ఆత్మలము తండ్రిని స్మృతి చేస్తున్నాము. యుద్ధ మైదానములోకి సంతోషంగా వెళ్ళాలి. కర్మలేమో తప్పకుండా చేయాల్సిందే. దేశ రక్షణకు అంతా చేయాల్సి వస్తుంది. అక్కడ ఉండేది ఒకే ధర్మము, మత భేదాల మాటే లేదు. ఇక్కడ అనేక అభిప్రాయభేదాలున్నాయి. నీటి కోసం, భూమి కోసం గొడవ పడ్తుంటారు. నీటి సరఫరా నిలిపి వేస్తూనే రాళ్ళు రువ్వడం మొదలు పెడ్తారు. పరస్పరంలో ధాన్యమును ఇవ్వకపోతే పరస్పరము గొడవలు చేసుకుంటారు.



మనము స్వరాజ్యాన్ని స్థాపన చేస్తున్నామని పిల్లలైన మీకు తెలుసు. చదువు ద్వారా రాజ్యము పొందుతారు. నూతన ప్రపంచము తప్పకుండా స్థాపన అవ్వనున్నది. ఇది నిర్ణయించబడింది కనుక ఎంత సంతోషం కలగాలి! ఏ విషయంలోనూ యుద్ధము-జగడాలు చేసే అవసరమే లేదు. ఉండడం కూడా చాలా సాధారణంగా ఉండాలి. 'మీరు అత్తగారింటికి వెళ్తున్నారు కాబట్టి, ముందుగా ఇప్పుడు వనవాసములో ఉన్నారు' అని బాబా అర్థము చేయించారు. ఆత్మలన్నీ వెళ్ళిపోతాయి, అంతేకాని శరీరాలు వెళ్ళవు. శరీర అభిమానమును కూడా వదిలేయాలి. మనము ఆత్మలము, 84 జన్మలు ఇప్పుడు పూర్తి అయ్యాయి. భారతదేశము స్వర్గంగా ఉండేది. ఇప్పుడిది కలియుగమని భారతదేశవాసులైన భారతీయులందరికీ చెప్పండి. కలియుగములో అనేక ధర్మాలున్నాయి. సత్యయుగంలో ఒకే ధర్మముండేది. భారతదేశము మళ్ళీ స్వర్గంగా అవ్వాలి. భగవంతుడు వచ్చి ఉన్నారని కూడా భావిస్తారు. పోను పోను భవిష్యవాణి కూడా చెప్తారు. వాయుమండలాన్ని చూస్తారు కదా. కనుక తండ్రి పిల్లలకు అర్థము చేయిస్తారు. తండ్రి అందరికి తండ్రే కదా! అందరికీ హక్కు ఉంది. 'నేను వచ్చాను, నన్ను మాత్రమే స్మరిస్తే మీ వికర్మలు వినాశనమౌతాయి' అని అందరికీ బాబా చెప్తున్నారు. ఎప్పుడైనా యుద్ధము జరగవచ్చని ప్రస్తుతము మనుష్యులకు తెలుసు. అది రేపైనా కావచ్చు. యుద్ధము తీవ్రతరమయ్యేందుకు ఎక్కువ సమయం పట్టదు. అయితే ఇంకా మన రాజధాని స్థాపన అవ్వలేదు కదా వినాశనం ఎలా జరుగుతుంది? ఇంకా నలువైపులా తండ్రి సందేశమే ఇవ్వలేదని పిల్లలు భావిస్తారు. 'నన్ను స్మృతి చేస్తే మీ వికర్మలు వినాశనమౌతాయి' అని పతితపావనులైన తండ్రి చెప్తున్నారు. ఈ సందేశం అందరి చెవులకు చేరాలి. ఒకవేళ యుద్ధమే జరగనీ, బాంబులు పడనీ... మా రాజధాని స్థాపనవుతుందని మీకు నిశ్చయముంది. అంతవరకు వినాశనం జరిగేందుకు వీలు లేదు. 'విశ్వములో శాంతి' అని అంటారు కదా! విశ్వములో యుద్ధమే జరిగితే.... విశ్వాన్ని నాశనం చేసేస్తారు.

ఇది విశ్వవిద్యాలయము. పూర్తి విశ్వమంతటికీ మీరు జ్ఞానాన్ని ఇస్తారు. తండ్రి ఒక్కరే వచ్చి పూర్తి విశ్వాన్ని మార్చేస్తారు(పరివర్తన చేస్తారు). వారేమో కల్పము ఆయువు లక్షల సంవత్సరాలని అనేస్తారు. దీని ఆయువు పూర్తిగా 5 వేల సంవత్సరాలని మీకు తెలుసు. క్రీస్తుకు 3 వేల సంవత్సరాల క్రితము స్వర్గముండేదని అంటారు. ఇస్లాం మతస్తులు, బౌద్ధులు మొదలైన వారందరి లెక్కాచారాన్ని వెలికి తీస్తారు. వారికి ముందు చరిత్రలో ఏ ఇతర ధర్మము పేరూ లేదు. మీరు తిథి, తారీఖులు చెప్పగలరు. కనుక మీకు ఎంత నషా ఉండాలి! జగడాలు మొదలైనవాటి మాటే లేదు. అనాథలైనవారే కొట్లాడుకుంటారు. మీరిప్పుడు 21 జన్మలకు ప్రాలబ్ధాన్ని తయారు చేసుకునే పురుషార్థము చేస్తారు. జగడాలాడుతుంటే శ్రేష్ఠమైన పదవి కూడా లభించదు, శిక్షలు కూడా అనుభవించవలసి

వస్తుంది. ఏ విషయమున్నా, ఏది కావాలన్నా తండ్రి వద్దకు రండి. చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోకండి అని ప్రభుత్వం కూడా చెప్తుంది కదా! మాకు విదేశీ పాదరక్షలు కావాలని ఎవరైనా అడిగితే, “ పిల్లలారా! మీరిప్పుడు వనవాసములో ఉన్నారు. అక్కడ మీకు చాలా సంపద లభిస్తుంది ” అని బాబా అంటారు. “ మీరు అలా కోరడం సరి కాదు. ఇక్కడ మీరు ఈ ఆశను ఎందుకు ఉంచుకుంటారు. ఇక్కడ చాలా సాధారణంగా ఉండాలి. లేకుంటే దేహాభిమానము వచ్చేస్తుంది. ఇందులో 'మన మతమును' నడిపించరాదు. బాబా ఎలా చెప్తే అలా చెయ్యాలి” అని అంటారు.వ్యాధి మొదలైనవి ఏవైనా వస్తే, డాక్టర్ మొదలైన వారిని కూడా పిలుస్తారు. ఔషధాలు మొదలైన వాటి ద్వారా అందరి సంభాళన జరుగుతుంది. అయినా అన్ని విషయాలు చూచేందుకు తండ్రి కూర్చొని ఉన్నారు. శ్రీమతమంటే శ్రీమతమే కదా! నిశ్చయములోనే విజయముంది. బాబా అంతా అర్థము చేసుకుంటారు కదా! బాబా సలహానుసారము నడవడంలోనే కళ్యాణముంది. స్వయానికి కూడా కళ్యాణము చేసుకోవాలి. ఎవరినైనా విలువైన వారిగా(వర్త్ పౌండ్‌గా) తయారు చేయలేకపోతే వారు పైసాకు కొరగాని వారనే అర్థము కదా. ఇక్కడ విలువ లేకుంటే అక్కడ కూడా విలువ ఉండదు. సర్వీసు యోగ్యులైన పిల్లలకు సర్వీసు చేయాలని ఎంత ఆసక్తి ఉంటుంది! సేవ కొరకు తిరుగుతూ ఉంటారు. సర్వీసు చేయకపోతే వారిని దయా హృదయులు, కళ్యాణకారులని అనరు. బాబాను స్మృతి చేయకుంటే తుచ్ఛమైన పనులు చేస్తూ ఉంటారు. తుచ్ఛమైన పదవినే పొందుతారు. మాకు శివబాబాతో యోగముందని, అంతా బి.కెలమని అనుకోరాదు. శివబాబా బ్రహ్మా ద్వారా మాత్రమే జ్ఞానాన్ని ఇవ్వగలరు. కేవలం శివబాబాను స్మృతి చేస్తే మురళీని ఎలా వింటారు? తర్వాత దాని ఫలితం ఎలా ఉంటుంది? చదవకపోతే ఏ పదవి పొందుతారు! అందరి అదృష్టము శ్రేష్ఠంగా తయారవ్వదని కూడా మీకు తెలుసు. అక్కడ నెంబరువారుగాపదవులుంటాయి. పవిత్రంగా అయితే అందరూ అవ్వనే అవ్వాలి. ఆత్మ పవిత్రమవ్వకుండా శాంతిధామానికి వెళ్ళలేరు.

తండ్రి అర్థము చేయిస్తున్నారు - మీరు అందరికీ ఈ జ్ఞానము వినిపిస్తూ ఉండండి, ఇప్పుడు వినకపోయినా, పోను పోను తప్పకుండా వింటారు. ఇప్పుడు ఎన్ని విఘ్నాలు, తుఫానులు జోరుగా వచ్చినా మీరు భయపడరాదు. ఎందుకంటే క్రొత్త ధర్మము స్థాపన అవుతుంది కదా, మీరు గుప్తంగా రాజధానిని స్థాపన చేస్తున్నారు. సేవాధారీ పిల్లలను చూసి బాబా చాలా సంతోషిస్తారు. శ్రీమతమును అనుసరించి మీకు మీరే రాజతిలకాన్ని దిద్దుకోవాలి. ఇందులో మీరు హఠము చేయరాదు, అనవసరంగా స్వయం నష్టపోరాదు. తండ్రి చెప్తున్నారు - పిల్లలూ! సేవాధారులుగా, కళ్యాణకారులుగాఅవ్వండి. బాగా చదువుకొని గ్యాలప్ చేయమని విద్యార్థికి టీచరు చెప్తారు కదా. మీకు 21 జన్మలకు

స్వర్గమనే స్కాలర్‌షిప్ లభిస్తుంది. రాజవంశములోకి వెళ్ళడమే చాలా పెద్ద స్కాలర్‌షిప్. మంచిది.

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:

1. సంగమ యుగములో చాలా సింపుల్‌గా, సాధారణంగా ఉండాలి. ఎందుకంటే ఇది వనవాసములో ఉండే సమయం. ఇక్కడ ఏ ఆశను ఉంచుకోరాదు. చట్టమును ఎప్పుడూ మీ చేతిలోకి తీసుకోరాదు. పోట్లాడరాదు - జగడాలాడరాదు.
2. వినాశనానికి ముందు నూతన రాజధానిని స్థాపన చేసేందుకు 'నన్ను స్మృతి చేస్తే వికర్మలు వినాశనమౌతాయి. మీరు పావనంగా అవుతారు' అని అందరికీ తండ్రి సందేశమును ఇవ్వాలి.

వరదానము :- " తండ్రి ద్వారా సఫలతా తిలకాన్ని ప్రాప్తి చేసుకునే సదా ఆజ్ఞాకారి, హృదయ సింహాసనాధికారి భవ "

భాగ్యవిధాత అయిన తండ్రి ప్రతిరోజు అమృతవేళలో తన ఆజ్ఞాకారి పిల్లల నుదుట సఫలతా తిలకాన్ని దిద్దుతారు. ఆజ్ఞాకారులైన బ్రాహ్మణ పిల్లలు ఎప్పుడూ శ్రమ లేక కష్టము అనే శబ్దాన్ని నోటితోనే కాదు సంకల్పములో కూడా తీసుకురాజాలరు. వారు సహజ యోగులుగా అవుతారు. అందువలన ఎప్పుడూ వ్యాకుల పడకండి,దయాహృదయులుగా అవ్వండి. అహంభావాన్ని, వహంభావాన్ని సమాప్తం చేయండి.

స్లోగన్ :- " విశ్వ పరివర్తన జరిగే తేదీ గురించి ఆలోచించకండి, స్వ పరివర్తన అయ్యే ఘడియ నిశ్చయం చేయండి. "

-: ఓంశాంతి :-